మనం
హైదరాబాద్
రంగారెడ్డి | మేడ్చల్
గురువారం | 30 | అక్టోబర్ | 2025 పేజీలు: 8

## రెవెన్యూ సెక్రెటరీ లోకేశ్‌కుమార్‌పై...
# విజిలెన్స్‌లో ఫిర్యాదు

-స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ల పదోన్నతి వ్యవహారం
-ఏపీసీ మాజీ సభ్యుడు బక్కా జడ్సన్ ఫిర్యాదు



సిటీబ్యూరో, మనం న్యూస్: స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ల పదోన్నతుల వ్యవహారం ముదురుతోంది. విజిలెన్స్, ఏసీబీ కేసులు ఉన్నప్పటికీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతులు ఎలా ఇస్తారంటూ ఏఐసీసీ మాజీ సభ్యుడు, సమాజిక కార్యకర్త బక్కా జడ్సన్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్‌కు బుధవారం ఫిర్యాదు చేయడం జరిగింది. పదోన్నతి పొందిన వారి రిమార్క్స్‌తో కూడిన వివరాలను ఆయన విజిలెన్స్ అధికారులకు దాఖలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ కార్యదర్శి లోకేశ్‌కుమార్ తన అధికారాలను దుర్వినియోగం చేశారంటూ ఫిర్యాదులో పేర్కొనడం జరిగింది. విజిలెన్స్ వారోత్సవాల్లో ఓ ఐఏఎస్ అధికారిపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు ఫిర్యాదు చేరడం చర్చనీయాంశంగా మారింది.

# వజీర్ అజహర్?

### మంత్రి హోదాలో జూబ్లీహిల్స్‌లో ప్రచారం?
### ఎట్టకేలకు హైదరాబాద్‌కు మంత్రి వర్గంలో చోటు

భాగ్యనగరం బ్యూరో, మనం న్యూస్: దేనికైనా సమయం.. సందర్భంగా రావాలంటారు. సరిగ్గా సమయం వచ్చిందని కాంగ్రెస్ పార్టీ మాజీ క్రికెటర్ అజహారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తున్నట్లు సోషల్‌మీడియాతో పాటు రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చజరుగుతోంది. దీంతో ఇప్పటి వరకు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ జిల్లాకు మంత్రి వర్గంలో స్థానం దక్కలేదన్న విమర్శను సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి తీరుస్తున్నట్లు కనిపిస్తున్నది. పనిలో పనిగా జూబ్లీహిల్స్ బై పోల్స్‌లో అజహారుద్దీన్ ట్రంప్‌కార్డుగా హస్తం పార్టీకి ఉపయోగపడే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

రాష్ట్ర రాజధానికి మంత్రి వర్గంలో స్థానం లేకుండా పోవడం రాజకీయాల్లో వెలితిగా మారింది. మంత్రి వర్గంలో స్థానం పొందేందుకు ప్రజాప్రతినిధులు తీవ్రంగానే ప్రయత్నిస్తున్నారు. ఢిల్లీలో చక్రం తిప్పుతున్నారు. అయినా

-మిగతా 2లో



# మొంథా ముసురు

-ఎడతెరిపి లేకుండా వర్షం
-అప్పుడప్పుడు ఓ మోస్తరు వాన
-బల్దియా, హైడ్రా బాస్‌ల పర్యటన
-జలమండలి అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన
-జంట జలాశయాల నుంచి మూసీలోకి నీరు విడుదల

2



# వజీర్ అజహార్?



### మొదటి పేజీ తరువాయి

ఎవరికీ అవకాశం దక్కడం లేదు. జూబ్లీహిల్స్ బై పోల్స్ రావడంతో అందివచ్చిన అవకాశంగా మైనార్టీ కోటాలో అజహారుద్దీన్‌ను మంత్రి పదవి వరిస్తుందని ప్రచారం జరుగుతోంది. జూబ్లీ టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నించిన అజహారుద్దీన్‌ను ఎమ్మెల్సీ విషయంలో స్పష్టత రావడంతో మైనార్టీ కోటాలో మంత్రిని చేయాలని హస్తం పార్టీ అధినేతలు భావిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్ బై పోల్స్ రావడం.. అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో మూడవ వంతు ఓటర్లు ముస్లిం మైనార్టీలు ఉండటంతో హస్తం పార్టీ నేతల్లో చర్చమొదలయ్యింది. మైనార్టీ ఓటర్లను నమ్మించాలంటే తప్పకుండా మంత్రి పదవిని కేటాయిస్తూ వారికి సముచిత స్థానం కల్పించాలనే చర్చ మొదలయ్యింది. ఇంకేముంది అనుకున్నదే తడవు అజహారుద్దీన్‌కు మంత్రి వర్గంలో స్థానం కల్పిస్తున్నారనే ప్రచారం ఊపందుకుంది.

**భలే ఛాన్స్?**

మంత్రి పదవి నిజమైతే అజహర్ జాక్‌పాట్ కొట్టారని చెప్పవచ్చు. జూబ్లీహిల్స్ సీటు కోసం చివరి వరకు ప్రయత్నించిన అజార్‌కు సీఎం రేవంత్‌రెడ్డి అనూహ్యంగా ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. బీసీ వర్గానికి చెందిన నవీన్ యాదవ్‌కు సీటు కేటాయించారు. అయితే, పార్టీ హైకమాండ్ వద్ద అజాహరుద్దీన్‌కు ఇచ్చిన హామీ మేరకు మంత్రిగా కేబినెట్‌లోకి తీసుకునేందుకు ముహూర్తం ఫిక్స్ అయ్యిందని సమాచారం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్.. అక్కడి సమీకరణాల్లో భాగంగానే ఇప్పుడు అజాహరుద్దీన్‌కు మంత్రి పదవి ఖరారు చేసినట్లు తెలుస్తోంది. ఎంఐఎం మద్దతు ద్వారా నియోజకవర్గంలో సామాజిక లెక్కలు కలిసి వస్తాయని అధిష్టానానికి వివరించారు. మైనార్టీ ఓటింగ్ అక్కడ గెలుపు ఓటములను డిసైడ్ చేయటంలో కీలకంగా మారుతోంది. మారుతున్న లెక్కలతో పాటుగా సర్వే నివేదికల ఆధారంగా రేవంత్ నిర్ణయాలు తీసుకుంటున్నారు. హైకమాండ్ సూచనలతో పాటుగా... మైనార్టీ వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చే క్రమంలో భాగంగా అజాహరుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వాలని డిసైడ్ అయ్యారు. దీంతో ఏ క్షణమైనా అజహర్ మంత్రిగా బాధ్యతలు చేపట్టవచ్చు.. వెనువెంటనే జూబ్లీహిల్స్‌లో హస్తం పార్టీ ప్రచారంలో ట్రంప్‌కార్డుగా మారి విక్టరీని అందించవచ్చని కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో జోరుగా చర్చజరుగుతోంది.

---

# మొంథా ముసురు

**-ఎడతెరిపి లేకుండా వర్షం**

**-అప్పడప్పడు ఓ మోస్తరు వాన**

**-బల్దియా, హైడ్రా బాస్‌ల పర్యటన**

**-జలమండలి అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన**

**-జంట జలాశయాల నుంచి మూసీలోకి నీరు విడుదల**




సిటీబ్యూరో, మనం న్యూస్: బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీవ్ర తుఫానుగా మారడంతో గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు శివార్లలో రోజంతా ముసురేసింది. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షంతో ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రాలేకపోయారు. అక్కడక్కడా ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కూడా నమోదయ్యింది. ఈ క్రమంలోనే పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. రహదారుల్లో వరద నీరు ప్రవహించడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఇందులో భాగంగానే బల్దియా బాస్ కర్ణన్.. హైడ్రా బాస్ రంగనాథ్ క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితులను పరిశీలించగా.. జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి జంట జలాశయాల్లోకి పెరుగుతున్న నీటిని దిగువకు విడుదల చేయిస్తూ... వర్షం తీవ్రతపై సమీక్ష ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో గ్రేటర్‌లోని పలు ప్రాంతాల్లో బల్దియా బాస్ కర్ణన్, హైడ్రా బాస్ రంగనాథ్, జలమండలి ఈడీ పర్యటించి పరిస్థితులను సమీక్షించారు. మాసబ్‌ట్యాంకు నుంచి లక్డీకాపూల్ వైపు వస్తున్నప్పుడు మెహదీ ఫంక్షన్ హాల్ వద్ద వర్షపు నీరు రోడ్డుపై నిలిచేందుకు కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ వర్షపు నీరు నిలవడంతో తీవ్ర ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని.. వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని ఇరువురు కమిషనర్లు అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఇక్కడ ఇరువైపులా రోడ్డును తవ్వి రెండు ఫీట్ల విస్తీర్ణంతో ఉన్న పైపులైన్లను వేశామని.. వాటికి మహవీర్ ఆసుపత్రి పరిసరాలతో పాటు చింతలబస్తీ ప్రాంతాల నుంచి వచ్చిన మురుగు, వరద నీటిని అనుసంధానం చేయాల్సినవసరం ఉందన్నారు. త్వరితగతిన ఈ పనులు కూడా పూర్తి చేయాలని సూచించారు. ఈ లోగా మహవీర్ ఆసుపత్రి ముందు నుంచి మెహిదీ ఫంక్షన్ హాల్ వరకు రోడ్డుకు పక్కగా ఉన్న పైపులైన్లలో పేరుకుపోయిన మట్టిని తొలగిస్తే.. సమస్య చాలా వరకు పరిష్కారం అవుతుందని కమిషనర్లు సూచించారు. ఒకటి రెండు రోజుల్లో ఈ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ పోలీసులు కూడా సహకరించి పైపులైన్ల అనుసంధాన పనులు త్వరగా జరిగేలా సహకరించాలని సూచించారు. లక్డీకాపూల్ పరిసరాలను సందర్శించిన వారిలో హైడ్రా అదనపు సంచాలకుడు వర్ల పాపయ్య, ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్ కమిషనర్లతో పాటు ఉన్నారు.

**జలమండలి అప్రమత్తం...**

భారీ వర్షాలవల్ల ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని రకాలుగా ముందస్తు చర్యలు చేపట్టాలని.. ఈఆర్టీ బృందాలు అప్రమత్తంగా ఉండాలని జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఈ రోజు ఉదయం ఆయన సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో.. ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్‌లు(ఈఆర్టీ), ఎస్పీటి వాహనాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తరచూ సీవరేజీ ఓవర్ ఫ్లో అయ్యే మ్యాన్‌హోళ్ల గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. నీరు నిలిచే ప్రాంతాలపైన ఈ బృందాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఈ సమయంలో కలుషిత నీరు సరఫరా కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, తాగునీటిలో తగిన మోతాదులో క్లోరీన్ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే వరద ప్రభావిత ప్రాంతాల్లో నీటి సరఫరాపై అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని.. ఈ ప్రాంతాల్లో కలుషిత నీరు సరఫరా కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని.. అధికారులు 24 గంటలు క్షేత్ర స్థాయిలో సిబ్బందితో పర్యవేక్షించుకోవాలని సూచించారు. జీహెచ్ఎంసీ, హైడ్రా, పోలీస్ శాఖల అధికారులతో కలిసి సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. ప్రజలు ఎలాంటి పరిస్థితుల్లోనూ మ్యాన్‌హోల్ మూతలను తెరవకూడదని ఆయన సూచించారు. ఇతర వివరాలకు జలమండలి కస్టమేర్ కేర్ 155313కి కాల్ చేయాలని ఆయన కోరారు.

## జంట జలాశయాలు...

ఎగువ నుంచి భారీగా వరద వస్తుండటంతో ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ నిండుకుండలా మారిపోయాయి. జలాశయాల గేట్లు ఎత్తివేసి నీటిని దిగువకు వదులుతున్నారు. శివార్లలో ఉన్న హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్‌కు వరద భారీగా వచ్చి చేరుకుంటుంది. నిన్నటి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వరద ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో జలమండలి అధికారులు అప్రమత్తమయ్యారు. ఉస్మాన్‌సాగర్ నిండు కుండలా మారడంతో.. ప్రాజెక్టు 10 గేట్లను రెండు అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఉస్మాన్‌సాగర్ నుంచి మూసీలోకి 2,630 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఇక హిమాయత్‌సాగర్ నాలుగు గేట్లను రెండు అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. హిమాయత్‌సాగర్ ప్రస్తుత నీటిమట్టం 1762.25 అడుగులుగా ఉంది. ఉస్మాన్‌సాగర్ ప్రస్తుత నీటిమట్టం 1788.85 అడుగులుగా ఉంది. దీంతో మూసీ నది పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. మూసీ వరదను జాగ్రత్తగా పరిశీలించాలని అధికారులకు జలమండలి ఎండీ ఆదేశాలు జారీ చేశారు. మంచిరేవుల కల్వర్టుపై నుంచి వరద నీరు పారుతుండడంతో రాకపోకలు బంద్ అయ్యాయి.



# అమరులైన పోలీసుల సేవలను గుర్తు చేసుకోవాలి

**నిమిషానికి రెండు డయాల్ 100 ఫోన్ కాల్స్ అటెండ్**
**సుధీర్ బాబు , రాచకొండ పోలీస్ కమిషనర్**
**విద్యార్థులు సోషల్ మీడియాకు ఎంతో దూరంగా ఉండాలి**
**సుధీర్ సంద్ర**
**మనం కూడా ఫ్రెండ్లీ సిటిజెన్ లాగా ఉండాలని,**
**సుద్దాల అశోక్ తేజ్**



మనం న్యూస్.అక్టోబర్ 29. రాచకొండ: ప్రజల కోసం విధులు నిర్వహించే పోలీసులకు ప్రజలు సహకారం అందించాలని, మెరుగైన సమాజం కోసం ప్రజలు కూడా యూనిఫామ్ లేని పోలీసులేనని రాచకొండ సిపి సుధీర్ బాబు అన్నారు.

ఈరోజు సరూర్ నగర్ స్టేడియంలో రాచకొండ సిపి సుధీర్ బాబు ఆధ్వర్యంలో పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా 2000 మందితో (విద్యార్థులు, కాలనీ వాసులు, తదితరులు) ప్రోగ్రాం నిర్వహించారు. దానికి సుద్దాల అశోక్ తేజ, సుధీర్ సంద్ర, డా, కవిత ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల్లో, ప్రజల్లో చైతన్యం నింపారు.

అభినందనీయమని అన్నారు.

రాచకొండ కమిషనరేట్ లో ప్రతి ఒక్క నిమిషానికి రెండు డయాల్ 100 ఫోన్ కాల్స్ అటెంప్ట్ చేస్తున్నామని, పోలీసులు అన్ని రకాల సేవలను ఏక కాలంలో పనిచేసి ప్రజలకు ఆరు విభాగాలుగా ఏర్పడి విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా సేవలు అందిస్తు, ప్రజలకు ప్రత్యేక భద్రత కల్పిస్తున్నట్లు గుర్తు చేశారు.

రాచకొండ కమిషనరేట్ పరిధిలోని పిల్లలకు దూరంగా ఉండే సీనియర్ సిటిజెన్స్ కి వారి ఇంటింటికి వెళ్లి సహయసహకారం అందిస్తున్నామని అన్నారు.

ఆపరేషన్ స్మైలీతో ప్రజలకు దగ్గర కావడం.. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే మా లక్ష్యమని, దేశంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలో అత్యధికంగా బాల కార్మికులను గుర్తించి వారికి బంగారు భవిష్యత్తు అందించామని గుర్తు చేశారు.

దేశంలో ఎన్.బి.డబ్ల్యూ ఫ్రీ కమిషనరేట్ గా రాచకొండ కమిషనరేట్ నిలిచింది రాచకొండ సిపి సుధీర్ బాబు గుర్తు చేశారు.

ప్రజలకు సేవలంధించే పోలీసుల సేవలను ప్రజలు గుర్తించాలి, ప్రజలకు అందించే సేవలను తెలియజేసేందుకు ప్రత్యేకంగా స్టాల్స్ ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నామని, ప్రజలకు ఫ్రెండ్లీ పోలీసింగ్ తో పాటు చట్ట వ్యతిరేకమైన చర్యలు చేసే వాళ్ళను శిక్షించడంలో రాచకొండ పోలీసులు ఎపుడైనా ముందుంటుందని గుర్తు చేశారు.

అనంతరం సుద్దాల అశోక్ తేజ్ మాట్లాడుతూ.. పోలీసులతో గానీ, ప్రతి ఒక్కరితో మనం కృతజ్ఞత కలిగి ఉండాలని సూచించారు.

ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉన్నట్లు మనం కూడా ఫ్రెండ్లీ సిటిజెన్ లాగా ఉండాలని, దేశం కోసం, మనం ఎంత ప్రశాంతంగా ఉంటున్నామో దానికి కారణం పోలీసులేనని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. అనంతరం కొన్ని పాటల రూపంలో ప్రజలు ఎలా ఉండాలో తెలిపారు. సుధీర్ సంద్ర మాట్లాడుతూ.. సోషల్ మీడియాకు విద్యార్థులు ఎంత దూరం ఉండాలో, సమాజంలో ఎలా మెదలాలో సూచించారు. పోలీసులు పడుతున్న కష్టాలని కళ్ళకి కట్టినట్లు చూపించి పోలీసుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని, డ్రగ్స్, గంజాయి, ర్యాగింగ్ తదితర వాటిపట్ల అవగాహన కల్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన స్టాల్స్ ను చూసి వివరించారు.

ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డిసిపి పద్మజా ఐపిఎస్, ఎల్బీనగర్ డీసీపీ అనురాధ ఐపిఎస్, యాదాద్రి భువనగిరి డీసీపీ ఆకాంక్ష్ యాదవ్ ఐపిఎస్, డీసీపీ క్రైమ్స్ అరవింద్ బాబు, డీసీపీ అడ్మిన్ ఇందిరా, డీసీపీ విమెన్ సేఫ్టీ ఉషా రాణి, డీసీపీ మహేశ్వరం సునీత రెడ్డి, ఎస్బి డీసీపీ జి నరసింహ రెడ్డి, డీసీపీ ఎస్ఓటి రమణ రెడ్డి, డీసీపీ ట్రాఫిక్ -1 శ్రీనివాస్, డీసీపీ ట్రాఫిక్ -2 శ్రీనివాసులు, సైబర్ క్రైమ్స్ డీసీపీ నాగలక్ష్మి, రోడ్ సేఫ్టీ డీసీపీ మనోహర్, డీసీపీ హెడ్ క్వార్టర్ శ్యామ్ సుందర్, అడిషనల్ డీసీపీలు, ఏసిపిలు తదితరులు పాల్గొన్నారు.



అనంతరం సిపి మాట్లాడుతూ.. సమాజంలో ప్రజలకు సేవలందించి అమరులైన పోలీసుల సేవలను గుర్తు చేసుకునేందుకు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో రాచకొండ పోలుసులు అందిస్తున్న సేవలు

ప్రజల కోసం విధులు నిర్వహించే పోలీసులకు ప్రజలు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. మెరుగైన సమాజం కోసం ప్రజలు కూడా యూనిఫామ్ లేని పోలీసులేనన్నారు.

ప్రజలకు సేవలంధించే క్రమంలో పోలీసులు ప్రాణాలు కోల్పోతున్న సంగతి అందరికీ తెలిసిందేనని

# ఎర్రగడ్డలో హోరెత్తిన బీఆర్ఎస్ ప్రచారం

**పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ యాదవ్ రెడ్డి**



కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి మగంటి సునీత గోపీనాథ్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎర్రగడ్డ డివిజన్లో విస్తృతంగా పర్యటించారు. డివిజన్ ఇన్చార్జ్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి, క్లస్టర్ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ ఒంటేరు యాదవ్ రెడ్డితో కలిసి ఛత్రపతి శివాజీ నగర్లోని బూత్ నెం 311 పరిధిలో ఇంటింటి పాదయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఇన్చార్జ్గా మూసాపేట మాజీ కార్పొరేటర్ పగడాల బాబూరావు వ్యవహరించారు. బూత్ ఇన్చార్జులు మడసు శ్రీనివాస్, సప్పిడి శ్రీనివాస్ రావు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు దారా సింగ్, సబ్ సింగ్, రాంచందర్, భరత్, మల్లేష్, గోపి, భరత్ సింగ్, జయంత్, బస్తీ నాయకులు పాల్గొన్నారు.





# సాకేత్ కాలనీ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తా..

**– ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.**

కాప్రా సర్కిల్, అక్టోబర్ 29 (మనం న్యూస్): సాకేత్ కాలనీ అభివృద్ధి కి అన్ని విధాలా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. బుధ వారం కాప్రా డివిజన్ పరిధిలోని సాకేత్ కాలనీ లో రోడ్డు నీ అలాగే స్టీమ్ వాటర్ డ్రైన్ నీ 44 లక్ష రూపాయల నిధులతో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆరెస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్ సాకేత్ కాలనీ అధ్యక్షులు జీఎస్రావు, జాయింట్ సెక్రటరీ రవీందర్రావు, కోశాధికారి చంద్రశేఖర్, రాజేశ్వర్రావు, నిరంజన్రావు, జగన్నాథరావు, శ్రీనివాసరావు, సాకేత్ స్వర్ణ అధ్యక్షులు సురేందర్రెడ్డి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ బొల్లారంలో ఘనంగా క్షేత్ర దినోత్సవం

మేడ్చల్, అక్టోబర్ 29( మనం జిల్లా ప్రతినిధి): మేడ్చల్ జిల్లా రాజ బొల్లారంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో వరి ఎన్ టి యు 1010 రకంపై క్షేత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. వర్షాకాలంలో మేడ్చల్ మండలంలో అన్ని గ్రామాలలో ఎంపిక చేయబడిన రైతులకు బ్రీడర్ సీడ్ ఎమ్ టి యు 1010 విత్తనాన్ని అందజేశారు. క్షేత్ర దినోత్సవం అని పురస్కరించుకొని ఎంపిక చేయబడిన రైతులకు శాస్త్రవేత్తలతో నేరుగా సొంత విత్తన అభివృద్ధికి మెలుకువలు తెలిపారు. మీరు పండించిన విత్తనాన్ని తోటి రైతులకు ఇవ్వాలని సూచించారు. శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాస్, సైంటిస్ట్ డాక్టర్ సుధా జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ, ఏడిఏ వెంకట్రావు, మేడ్చల్ మండల వ్యవసాయ అధికారి మాధవరెడ్డి, ఏఈఓ తేజస్విని సుమిత రైతులు బిక్షపతి లక్ష్మీనారాయణ, మల్లేష్, రమేష్ లక్ష్మణ్ పాల్గొన్నారు.



# బహిరంగంగా మట్టి తరలింపు

**అధికారులు అంటే భయం లేదు**

**ఇష్టారాజ్యంగా మట్టి తరలింపు**

**గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలో ఏం జరుగుతుంది**



మేడ్చల్, అక్టోబర్ 29( మనం జిల్లా ప్రతినిధి): మేడ్చల్ జిల్లా గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలో జోరుగా మట్టిని తరలిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎవరికి తోచిన విధంగా వారు మట్టిని తరలిస్తూ జేబులు నింపుకుంటున్నారు. ఏ మట్టిని తరలించాలన్న అధికారుల అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. అయితే ఎలాంటి అనుమతులు తీసుకోకుండా గుండ్ల పోచంపల్లి లో బహిరంగంగానే మట్టి దందాకు పాలు పడుతున్నారన్నా విమర్శలు ఉన్నాయి

### మట్టిని నిలువ చేసి ఆర్డర్ల ద్వారా విక్రయాలు

అధికారుల కండ్లుగప్పి మట్టిని తరలించడం ఆనవైతి.. అయితే గుండ్ల పోచంపల్లి రూటే సపరేటు... బహిరంగంగానే మట్టిని తరలిస్తూ ఓ రహస్య ప్రదేశంలో మట్టిని డంపు చేసుకుని.. ఆర్డర్ల ప్రకారం మట్టిని అమ్ముకుంటున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే మా ఇష్టం అంటూ యదేచ్ఛగా పగటిపూటే మట్టిని తరలిస్తూ రహస్య ప్రాంతంలో మట్టిని డంపు చేసుకొని దందా చేస్తున్నారన్నా ఆరోపణలు వినిపిస్తున్నాయి. గుండ్ల పోచంపల్లి లో ఈ దందా గత కొద్దిరోజులుగా సాగుతుంది. అయినా సంబంధిత అధికారులు దందా నిర్వాహకులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి.

### సెల్లార్ల పేరుతో అక్రమ దందా

సెల్లార్ల పేరుతో ఎర్ర మట్టి అక్రమ దందా జోరుగా సాగుతుంది. నిజానికి సెల్లార్లో తీసిన మట్టిని బయటకు అమ్మడానికి వీలు లేదు. సెల్లార్లో తీసిన మట్టిని అక్కడే ఉంచుకొని మళ్లీ అదే మట్టిని వాడుకోవాల్సి ఉంటుంది అయితే మేడ్చల్ జిల్లాలో మాత్రం ఆ నిబంధనలు ఏ ఒక్కరు పాటించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. సెల్లార్ల కెళ్ళి మట్టి తీయాలి అమ్ముకోవాలి. ఈ తంతు గత కొద్దిరోజులుగా జిల్లాలో సాగుతుంది. ఇటీవల కొంపల్లి లోని ఓ సెల్లార్ నుంచి మట్టిని తవ్వి మునిరాబాద్ కు తరలించినట్లు తెలిసింది.

### లక్ష్మాపూర్‌లో ఎర్ర మట్టి దందా

మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి లక్ష్మాపూర్ లో ప్రభుత్వ భూమి నుండి ఎర్రమట్టిని నవ్వుతూ అక్రమ దందాకు పాల్పడుతున్నారు. ఎలాంటి అనుమతులు తీసుకోకుండా మట్టి తరలిస్తున్న అటు రెవెన్యూ అధికారులు కానీ ఇటు మైనింగ్ అధికారులు కానీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో అక్రమ మట్టి దందా చేస్తున్నవారు మరింత రెచ్చిపోతున్నారన్నా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ సంపదను కొల్లగొడుతున్న అధికారులలో చలనం లేకపోవడంపై అనుమానాల పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

### జిల్లాలో ఇంత జరుగుతున్న అధికారులు ఎక్కడ?

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లో యదేచ్ఛగా అక్రమ మట్టి దందా సాగుతున్న సంబంధిత మైనింగ్ అధికారులు కానీ రెవెన్యూ అధికారులు కానీ స్పందించడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మట్టి అక్రమ దందా సాగిస్తున్న వారిపై మైనింగ్ అధికారులు కఠిన చర్యలు తీసుకుంటే కానీ ఇలాంటి ఘటనలు పునరావృతం కావని, అయితే మైనింగ్ చూసి చూడనట్లుగా వ్యవహరించడం వల్ల మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో జోరుగా అక్రమంగా మట్టి దందా సాగుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.



## చరణ్ కుమార్ పిసికి నివాళులర్పించిన రాచకొండ సిపి సుధీర్ బాబు

మనం న్యూస్. అక్టోబర్ 29.రాచకొండ: వి.చరణ్ కుమార్ రాచకొండ కమిషనరేట్ లో ఏఆర్ పి సి గా సెలెక్ట్ అయ్యారు. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో లో డిప్యూటేషన్లో పనిచేస్తున్నారు. 2025 సెప్టెంబర్ 23న ముంబై ఆపరేషన్ ముగించుకుని తిరిగి వస్తున్న సమయంలో వాహనం ప్రమాదానికి గురైంది. అందులో ఆయన కాలు (శిన్ బోన్) గాయపడింది. మొదట స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందారు. గాయం మానకపోవడంతో యశోద ఆసుపత్రి, మలక్పేట్లో డాక్టర్లు చిన్న సర్జరీ చేయాలని సూచించారు. 2025 అక్టోబర్ 16 మరియు 24 తేదీలలో రెండు సర్జరీలు జరిగాయి. 24 అక్టోబర్ మధ్యాహ్నం 1.30కు ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు.



ఇంటికి చేరుకున్న కొద్ది సేపటికి (సుమారు 1.45 గం) చారణ్కుమార్ ను అనూహ్యంగా మూర్ఛపోయారు. వెంటనే యశోద ఆసుపత్రికి తీసుకెళ్లగా, అక్కడ డాక్టర్లు ఆయనను మృతుడిగా ప్రకటించారు.

రాచకొండ సిపి సుధీర్ బాబు యశోద ఆస్పత్రికి వచ్చి నివాళులర్పించారు.

ఆయన వయస్సు 34 సంవత్సరాలు.చరణ్ కుమార్ కి భార్య మరియు ఇద్దరు స్కూల్కి వెళ్లే పిల్లలున్నారు.



## విద్యుత్ తీగ తగిలి పాడిగేదే మృతి

ఘట్కేసర్ మన న్యూస్ అక్టోబర్ 29: ఘట్కేసర్ మున్సిపాలిటీ మర్రిపల్లిగూడకు చెందిన మేకల జంగయ్య రోజు మాదిరిగానే తనకున్న పాడిగేదేలను తన వ్యవసాయ క్షేత్రంకు మేతకోసం తీసుకెళ్లుతాడు. బుధవారం పాడిగేదేలు మధర్ థెరిస్సా కళాశాల సమీపంలో మేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుతీగ తెగికిం దపడి పాడిగేదుకు తగిలింది. విద్యుత్ తీగ తగిలి పాడిగేదే మృతిచెందింది. దాదాపు లక్ష రూపాయాల విలువ చేసే పాడిగేదే మృతిచెందడంతో జంగయ్య కంటతడి పెట్టుకున్నాడు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే తన గేదే మృతిచెందిందని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ప్రభుత్వం నష్టపరిహారం అందజేయాలని కోరారు....



## కేసీఆర్ చేసిన అభివృద్ధితో సునీతమ్మనే గెలుస్తుంది

**ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**

**ఎల్లారెడ్డి గూడలో మాగంటి సునీతమ్మ ఎన్నికల ప్రచారం**

**పాల్గొన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితాఇంద్రా రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

షాద్ నగర్, అక్టోబర్ 29(మనం న్యూస్) జూబ్లీహిల్స్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతమ్మను కేసీఆర్ చేసిన అభివృద్ధి చూసి గెల్పిస్తామని ప్రజలే స్వచ్ఛందంగా చెప్తున్నారని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. బుధవారం సోమాజిగూడ డివిజన్ లోని ఎల్లారెడ్డిగూడలో మాగంటి సునీతమ్మ ఇంట్టింటి ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ ప్రచారంలో మాజీ కార్పొరేటర్ మహేష్ యాదవ్, భూత్ ఇన్చార్జులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.... ఈ సందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు గాని హామీలను ప్రకటించి ప్రజలను మోసం చేసిందని అన్నారు ఇటువంటి పరిస్థితుల్లో చేతుల్లో అభివృద్ధి చూపే బీఆర్ఎస్ వైపే ప్రజలు మొగ్గుచూపుతున్నారని అన్నారు



## చలో కలెక్టరేట్ ధర్నా కార్యక్రమం

**ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి... భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం**

షాద్ నగర్, అక్టోబర్ 29 (మనం న్యూస్): విద్యార్థిని విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. భారీ వర్షాలను సైతం లెక్కచేయకుండా పెద్ద సంఖ్యలో చలో కలెక్టరేట్ ధర్నా కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం షాద్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు శీలం శ్రీకాంత్ మరియు బీఆర్ఎస్వీ నాయకులు పాల్గొన్నారు. ఈ రోజు బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చలో కలెక్టరేట్ ధర్నా కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట బీఆర్ఎస్వీ నాయకులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది..వేంటనే ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

### వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా

# ‘బ్రెయిన్ స్ట్రోక్’ పై అవగాహన కార్యక్రమం ప్రారంభించిన యశోద హాస్పిటల్స్

**ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించిన హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్**



మనం న్యూస్ . 29 అక్టోబర్ :హైదరాబాద్: ‘ప్రపంచ బ్రెయిన్ స్ట్రోక్ డే’ సందర్భంగా సికింద్రాబాద్ యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్రెయిన్ స్ట్రోక్ అవగాహన కార్యక్రమాన్ని హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్ యశోద హాస్పిటల్స్ గ్రూప్, డైరెక్టర్, డాక్టర్. పవన్ గోరుకంటి తో కలిసి ప్రారంభించారు. ప్రపంచ స్ట్రోక్ దినోత్సవం (వరల్ బ్రెయిన్ స్ట్రోక్ డే) ప్రతి సంవత్సరం అక్టోబర్ 29న జరుపుకుంటారు. స్ట్రోక్ సంకేతాలను త్వరగా గుర్తించడం మరియు సకాలంలో వైద్య సహాయం పొందడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చు. స్ట్రోక్ యొక్క తీవ్రత, నివారణ, చికిత్స మరియు లక్షణాల గురించి ప్రజలలో అవగాహన పెంచడం దీని ముఖ్య ఉద్దేశ్యం.

ఈ సందర్భంగా హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్ మాట్లాడుతూ.. బ్రెయిన్ స్ట్రోక్ అంటే మెదడుకు రక్త ప్రసరణకు అంతరాయం కలగడం. ఇది మెదడు కణాలకు ఆక్సిజన్ మరియు పోషకాలు అందకుండా చేసి, కొన్ని నిమిషాల్లో మెదడు కణాలు చనిపోవడానికి దారితీస్తుంది. స్ట్రోక్ లక్షణాలను వెంటనే గుర్తించడం చాలా ముఖ్యం, ఎందుకంటే తక్షణ వైద్య సహాయం ప్రాణాలను రక్షించగలదు మరియు శాశ్వత వైకల్యాన్ని నివారించగలదు. తాజా గణాంకాల ప్రకారం భారతదేశంలో సంవత్సరానికి సుమారుగా 1.8 మిలియన్ల కొత్త బ్రెయిన్ స్ట్రోక్ కేసులు నమోదవుతున్నట్లు గణాంకాలు చెప్తున్నాయన్నారు. గత 30 సంవత్సరాలలో 51% కొత్త కేసులు (1990లో 650,000 నుండి 2025లో 1.25 మిలియన్లకు పైగా) పెరిగాయన్నారు. బ్రెయిన్ స్ట్రోక్ యొక్క ప్రాబల్యం పాశ్చాత్య దేశాలతో పోలిస్తే మన దేశంలో యువకులలో గణనీయమైన సంఖ్యలో బ్రెయిన్ స్ట్రోక్ లు పెరిగాయని, వాయు కాలుష్యం మరియు జీవనశైలి మార్పులు వంటి అంశాలు ఈ పెరుగుదలకు దోహదం చేస్తున్నాయన్నారు.

బ్రెయిన్ స్ట్రోక్ యొక్క సాధారణ లక్షణాలు ఆకస్మిక బలహీనత, ముఖం, చేయి లేదా కళ్లల్లో తిమ్మిరి, మాట్లాడటంలో లేదా అర్థం చేసుకోవడంలో ఇబ్బంది, తీవ్రమైన తలనొప్పి, చూపు మందగించడం మరియు నడవడంలో ఇబ్బంది 9ఏర్పడుతుంది అన్నారు. మహిళలతో పోలిస్తే పురుషుల్లో పక్షవాతం వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అధిక రక్తపోటు, మధుమేహం, ధూమపానం, మద్యపానం, ఊబకాయం వంటి ఆరోగ్య సమస్యలు పక్షవాతం ప్రమాదాన్ని పెంచుతాయి. అందుకే వయసు పెరిగే కొద్దీ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం తప్పనిసరని, ముఖ్యంగా బ్రెయిన్ స్ట్రోక్ పట్ల అందరిలో మరింత అవగహన రావడం ఎంతో అవసరమని, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపారు. యశోద హాస్పిటల్స్ గ్రూప్, డైరెక్టర్, డాక్టర్. పవన్ గోరుకంటి మాట్లాడుతూ.. బ్రెయిన్ స్ట్రోక్ ట్రీట్మెంట్ కోసం అందుబాటులోకి తెచ్చిన అత్యాధునిక చికిత్స విధానం మెకానికల్ థ్రోంబెక్టమీ అని పిలువబడే ఒక కొత్త చికిత్సా సాంకేతికత చాలా మంది రోగులను వైకల్యం మరియు ప్రాణాపాయం నుండి కాపాడుతోంది. మెదడుకు రక్త సరఫరా నిలిచిపోయినప్పుడు స్ట్రోక్ సంభవిస్తుంది, ఫలితంగా మెదడు కణాలకు తాత్కాలిక లేదా శాశ్వత నష్టం జరుగుతుంది. మెకానికల్ థ్రోంబెక్టమీ ప్రక్రియ రక్త నాళాలలో గడ్డలను క్లియర్ చేయడంలో సహాయపడుతుంది, మెదడుకు రక్త ప్రసరణను తిరిగి ఏర్పాటు చేస్తుంది. యశోద హాస్పిటల్స్ ఈ చికిత్సను అందించడంలో ముందంజలో ఉంది. ఈ అత్యాధునిక మెకానికల్ థ్రోంబెక్టమీ చికిత్స విధానం ద్వారా బ్రెయిన్ స్ట్రోక్ తరువాత కూడా తిరిగి మములు జీవితం గడపగాల్గుతున్నారు. ఈ చికిత్స బ్రెయిన్ స్ట్రోక్ ప్రారంభ లక్షణాల తర్వాత 24 గంటల వరకు చేయవచ్చు అని. యశోద హాస్పిటల్స్ గ్రూప్, డైరెక్టర్, డాక్టర్. పవన్ గోరుకంటి తెలియజేసారు.

ఈ అవగాహన కార్యక్రమంలో సీనియర్ న్యూరాలజిస్టు, డాక్టర్. ఆర్. ఎన్. కోమల్ కుమార్, డాక్టర్. శివరామ్ రావు, సీనియర్ న్యూరో సర్జన్లు, డాక్టర్. అయ్యాదురై, డాక్టర్. కె.యస్. కిరణ్, సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ యూనిట్ హెడ్, డాక్టర్. విజయ్ కుమార్ , డాక్టర్లు, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపు ఖాయం

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**జూబ్లీహిల్స్‌లో భారీ వర్షంలో సైతం ఎన్నికల ప్రచారం**

షాద్ నగర్, అక్టోబర్ 29 (మనం న్యూస్) కాంగ్రెస్ పార్టీ పలు సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో నిలిచింది.. గెలుపు దిశగా ముందడుగు వేస్తుంది.. కాంగ్రెస్ గెలుపు.. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి కొత్త మలుపు.. అంటున్నారు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.. అదే సమయంలో కాంగ్రెస్ గెలుపు ఖాయమంటున్నారు..రాజధాని నగరంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు.

ఒకవైపు భారీ వర్షాలు తుఫాన్ ను లెక్క చేయకుండా ప్రచారంలో ఎమ్మెల్యే శంకర్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలలో కాంగ్రెస్ తనదైన ముద్ర వేసిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఆటో డ్రైవర్లను కలిసి వారి సమస్యలను విన్నారు. పండ్ల అమ్మకం దారులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇలా అన్ని వర్గాలను కలుస్తూ, వారి సమస్యలను వింటూ ప్రచారంలో తనదైన ముద్ర వేశారు. ఆయన ప్రచారానికి ప్రజల నుంచి భారీ స్పందన లభించడం విశేషం.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో భాగంగా బూత్ నెంబర్ 246లో ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి కాంగ్రెస్కు భారీ స్పందన ఉందని, కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని స్పష్టం చేశారు. అనంతరం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ విజయానికి అంకితభావంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు..



# జేఎన్టీయూలో అప్రమత్తత వారోత్సవాలు

**‘సంచార్ సాథి’ వేదికపై అవగాహన**



కేపీహెచ్బీ కాలనీ,మనం న్యూస్: జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్టీయూహెచ్), టెలికమ్యూనికేషన్స్ విభాగం (డీఓటీ) సంయుక్తంగా ‘మన భాగస్వామ్య బాధ్యత‘ అనే థీమ్తో విజిలెన్స్ అవేర్నెస్ వీక్ 2025ను నిర్వహించాయి. యూజీసీ-ఎంఎంటీసీ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో సమగ్రత, పారదర్శకత, జవాబుదారీతనం ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.ఈ సందర్భంగా డీఓటీ అధికారులు ’పౌర-కేంద్రీకృత చొరవల’పై ఒక ప్రజెంటేషన్ ఇచ్చారు. ముఖ్యంగా, టెలికాం సేవల పారదర్శకత కోసం రూపొందించిన ‘సంచార్ సాథి’ ప్లాట్ఫా అవగాహన కల్పించారు. పెరుగుతున్న సైబర్ మోసాల నేపథ్యంలో, సైబర్ భద్రతపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఓటీ ఉన్నతాధికారులు అశోక్ కుమార్ (ప్రిన్సిపల్ కంట్రోలర్ ఆఫ్ కమ్యూనికేషన్ అకౌంట్స్), ఎం. అనిత (కమ్యూనికేషన్ అకౌంట్స్ కంట్రోలర్), ప్రతిమ కండెల, ఎం. నాగేష్ రావు (టెలికాం స్పెషల్ డైరెక్టర్ జనరల్), జి. కొండా రెడ్డి (వైర్లెస్ మానిటరింగ్ స్టేషన్ డైరెక్టర్) పాల్గొన్నారు. జేఎన్టీయూహెచ్ రెక్టర్ కె. విజయకుమార్ రెడ్డి, యూసీఈఎస్టీహెచ్ ప్రిన్సిపాల్ జి. వెంకట నరసింహ రెడ్డి డీఓటీ చొరవను అభినందించారు.

# జేఎన్టీయూలో సైబర్ సెక్యూరిటీ క్లబ్

**యూసీఈఎస్టీహెచ్లో ప్రారంభం**




కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్: జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ (జేఎన్టీయూహెచ్) పరిధిలోని యూసీఈఎస్టీహెచ్లో బుధవారం ’సైబర్ సెక్యూరిటీ స్టూడెంట్ క్లబ్’ ప్రారంభమైంది. గోల్డెన్ జూబ్లీ సెమినార్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వి. నరసింహ రెడ్డి, డైరెక్టర్లు డాక్టర్ పి. భ్రమర, డాక్టర్ ఆర్. శ్రీదేవి, సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ కె. పి. సుప్రీతి హాజరయ్యారు.వర్క్షాప్లు, నిపుణుల చర్చల ద్వారా సైబర్ భద్రతపై అవగాహన కల్పించడం, పరిశ్రమకు, విద్యకు మధ్య అంతరాన్ని తగ్గించడం, అపోహలను తొలగించడం ఈ క్లబ్ లక్ష్యమని విద్యార్థి సమన్వయకర్తలు తెలిపారు.ప్రారంభం సందర్భంగా ఇన్ఫోసిస్ సైబర్ సెక్యూరిటీ సీనియర్ ఆర్కిటెక్ట్ మాధవ్ అయ్యగారి నిపుణుల చర్చను అందించారు. సీఎస్ఈ (సైబర్ సెక్యూరిటీ) తృతీయ సంవత్సరం విద్యార్థులు ఆకర్ష్, అఫీధ, అరవింద్, యుక్తశ్రీ క్లబ్ సమన్వయకర్తలుగా వ్యవహరిస్తున్నారు.



# నిజాంపేట్లో ప్రభుత్వ భూమి కబ్జా

**అక్రమ నిర్మాణంపై ఆర్డీవోకు ఫిర్యాదు**
**తక్షణమే కూల్చివేయాలని ఆకుల సతీష్ డిమాండ్**

కుత్బుల్లాపూర్, మనం న్యూస్: నిజాంపేట్ బృందావన్ కాలనీలోని సర్వేనెంబర్ 90లో ఉన్న సుమారు 500 గజాల ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణం జరుగుతోందని ఆకుల సతీష్ ఆరోపించారు. ఎలాంటి మున్సిపల్, రెవెన్యూ అనుమతులు లేకుండా కేవలం అనుమతి కోసం దరఖాస్తు చేశాననే నెపంతో భవనం నిర్మిస్తున్నారని ఆయన తెలిపారు.ఈ అక్రమ నిర్మాణంపై సోమవారం ఫిర్యాదు చేసినా అధికారులు చర్యలు తీసుకోలేదని సతీష్ విమర్శించారు. ప్రభుత్వ భూమిలోని నిర్మాణాన్ని కూల్చివేసి, స్థలాన్ని స్వాధీనం చేసుకోకపోవడంపై రెవెన్యూ అధికారుల తీరును నిరసిస్తూ ఆర్డీవోకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.బుధవారం మున్సిపల్ అధికారులతో మరోసారి మాట్లాడగా, సిబ్బంది కేవలం సెంట్రింగ్ మాత్రమే తొలగించి చేతులు దులుపుకున్నారని అన్నారు. ఇది సరికాదని, తక్షణమే అక్రమ కట్టడాన్ని పూర్తిగా కూల్చివేసి, ఆ స్థలాన్ని ప్రభుత్వమే స్వాధీనం చేసుకుని, ప్రజల అవసరార్థం పార్కు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



# జన్మభూమి కాలనీలో కార్పొరేటర్ పాదయాత్ర

**పెండింగ్ పనులను పరిశీలించిన వెంకటేష్ గౌడ్**
**త్వరలో డ్రైనేజీ, సీసీ రోడ్ల పూర్తికి హామీ**

కేపీహెచ్బీ కాలనీ,మనం న్యూస్: ఎల్లమ్మబండ పరిధిలోని 124వ డివిజన్ జన్మభూమి కాలనీలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ బుధవారం పర్యటించారు. కాలనీలో డ్రైనేజీ, సీసీ రోడ్లకు సంబంధించిన సమస్యలు ఉన్నాయని స్థానికులు ఆయన దృష్టికి తీసుకెళ్లగా, కార్పొరేటర్ కాలనీలో పాదయాత్ర చేసి సమస్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జన్మభూమి కాలనీలో ఇప్పటికే చాలా వరకు రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. మిగిలి ఉన్న కొంతమేర డ్రైనేజీ, సీసీ రోడ్ల పనులను కూడా త్వరలో పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. కాలనీకి 300 మీటర్ల డ్రైనేజీ లైన్ మంజూరైందని, వెంటనే పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తిచేస్తామని భరోసా ఇచ్చారు.అనంతరం కొన్ని గల్లీలలో నిర్మాణ దశలో ఉన్న భూగర్భ డ్రైనేజీ (యూజీడీ) పనులను పరిశీలించారు. పనులను నాణ్యత ప్రమాణాలతో వేగంగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఫోన్లో ఆదేశించారు. డ్రైనేజీ లైన్ల పనులు పూర్తయిన వెంటనే సీసీ రోడ్ల నిర్మాణం ప్రారంభిస్తామని కాలనీ వాసులకు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో శివ, రెహ్మాన్, నాగరాజు, బాలకృష్ణ, రాము, బీముడు, మహేష్, తిరుపతి, రామకృష్ణ, శివ, ప్రవీణ్, పెద్ద రాజు, సోమయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో

# వరి పంట నష్టం

**మొంథా తుఫాన్ ఎఫెక్ట్**
**ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో అవస్థలు**

మేడ్చల్, అక్టోబర్ 29( మనం జిల్లా ప్రతినిధి): మొంథా తుఫాన్ ప్రభావం మేడ్చల్ జిల్లాలో స్పష్టంగా కనిపించింది. అర్ధరాత్రి నుండి మరుసటి రోజు వర్షం కురుస్తుండడం వల్ల జనజీవనం అస్తవ్యస్తంగా తయారైంది. రోడ్లపై వరద నీరు నిలిచిపోయింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. గోతులు పడ్డ పడ్డ రోడ్లపై నీరు చేరి ఎక్కడ గోతి ఉందో ఎక్కడ రోడ్డ ఉందో అర్థం కాక ప్రయాణికులు అవస్థలు పడ్డారు. మేడ్చల్ జిల్లాలోని మేడ్చల్ తో పాటు, షామీర్పేట్, అలియాబాద్, తూముకుంట, ఎల్లంపేట మున్సిపల్ పరిధిలో పరిస్థితి ఇదే విధంగా ఉంది. ముఖ్యంగా ఉదయం పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఉద్యోగుల సైతం విధుల కోసం వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు




వరి పంట నష్టంకు నష్టం

తుఫాను ఎఫెక్ట్ వల్ల మేడ్చల్ జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం వల్ల జిల్లాలో ప్రధాన పంటైన వారికి నష్టం జరిగింది. ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని నూతనకల్ ప్రాంతంలో గాలి వెయ్యడం వల్ల వరి పంట పక్కకు ఒరిగింది. అంతేకాకుండా రోడ్లపై ఆరబెట్టిన వడ్ల సైతం

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో వడ్లు తడిచిపోయాయి. మేడ్చల్ జిల్లాలో సన్న రాకపు వరిని వేస్తారు. ఇందులో భాగంగా మేడ్చల్ జిల్లాలో 4,580 ఎకరాలలో సన్న రకపు వరిని వేశారు. సన్న రాకపు వరి అంతా కొత్త ఆలస్యంగా చేతికి వస్తుంది. మరో రెండు వారాల లో చేతికి వచ్చే పంట తుఫాను ప్రభావం వల్ల కురిసిన వర్షంతో వరి కి కొంత నష్టం జరిగినట్లు తెలుస్తుంది. నూతనకల్ పరిసర ప్రాంతాలలో ఇంకా చేతికి రాని సన్న రకపు వరి తుఫాన్ ప్రభావం వల్ల కురుస్తున్న వర్షం తో పక్కకు ఒరిగి నష్టం వాటిల్లినట్లు రైతులు ఆందోళన చెందుతున్నారు. తుఫాన్ ప్రభావము గురువారం సైతం ఉన్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# మహీంద్రా ఎలెక్ట్రిక్ కార్లకు శాంసంగ్ డిజిటల్ 'కీ' సేవలు

పంజాగుట్ట,మనంన్యూస్:ప్రముఖ ఎలెక్ట్రానిక్ బ్రాండ్ అయిన శాంసంగ్ తమ శాంసంగ్ వాలెట్ యాప్ ద్వారా మహీంద్రా ఎలెక్ట్రిక్ ఎస్యువి వాహనాలకు డిజిటల్ కీ సేవలను అందిస్తున్నట్లు ప్రకటించింది.ఈ మేరకు ఇరు సంస్థల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది.శాంసంగ్ ఇండియా విభాగం సర్వీసెస్ అండ్ యాప్స్ బిజినెస్ సీనియర్ డైరెక్టర్ మధుర్ చతుర్వేది మాట్లాడుతూ శాంసంగ్ వాలెట్ యాప్ ద్వారా అందించే డిజిటల్ కీ సదుపాయంతో మహీంద్రా ఎలెక్ట్రిక్ కార్ యజమానులు తమ గాలక్సీ స్మార్ట్ ఫోన్ ఉపయోగించి లాక్, ఆన్ లాక్ చేసే వీలు కల్పిస్తున్నాం అన్నారు.అసలైన తాళం అవసరం లేకుండానే కేవలం ఫోన్ లోని యాప్ ద్వారా వాహనాన్ని స్టార్ట్




కూడా చేయొచ్చు అన్నారు.అంతేకాకుండా డిజిటల్ కీ ని తమ స్నేహితులు,బంధువులతో పంచుకునే వీలుంటుందని పేర్కొన్నారు.మహీంద్రా ఎస్యువి యజమానుల కోసం శాంసంగ్ డిజిటల్ కీ సౌలభ్యం తీసుకు రావడం ఎంతో ఉత్సాహంగా ఉందన్నారు.డ్రైవింగ్ వంటి కార్యకలాపాలను సులభతరం చేసే నూతన విధానాలను శాంసంగ్ ద్వారా మరింత మంది గాలక్సీ వినియోగదారులకు అందించడానికి మహీంద్రతో తమ భాగస్వామ్యం మరో ముందడుగుగా అభివర్ణించారు.మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ ఆటోమోటివ్ డివిజన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,మహీంద్రా ఎలెక్ట్రిక్ ఆటోమొబైల్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నళినికాంత్ గొల్లకుంట మాట్లాడుతూ తమ ఎస్యూవీలు ఎక్సఈవీ 9ఇ, బిఈ 6 అధునాతన సాంకేతికత,ఫ్యూచరిస్టిక్ డిజైనులతో తమ వినియోగదారులను ఆకట్టుకుంటున్నాయన్నారు.శాంసంగ్ వాలెట్ ద్వారా డిజిటల్ కార్ కీ అనే ఫస్ట్ ఇన్ క్లాస్ ఫీచర్ అందించేందుకు ఆనందంగా ఉందన్నారు.దేశీయ వినియోగదారుల కోసం ప్రీమియం,ఇంటెలిజెంట్ ఎలెక్ట్రిక్ ఎస్యువిలతో అసాధారణమైన యాజమాన్య అనుభవం అందించాలనే తమ నిబద్ధతకు ఈ ఆవిష్కరణ ఉదాహరణగా పేర్కొన్నారు.డిజిటల్ కార్ కీ పరికరం దొగతనం అయినా కూడా శాంసంగ్ ఫండ్ సేవల ద్వారా డివైజ్ లాక్ చేయవచ్చని చెప్పారు.డిజిటల్ కార్ కీ తో సహా ఇతర డేటా తొలగించవచ్చని స్పష్టం చేశారు.తద్వారా తమ వాహనాలకు మరింత భద్రత కల్పించుకోవచ్చు అని వెల్లడించారు.

# పార్క్ స్థలానికి 'హైడ్రా' కంచె

**కబ్జా యత్నాన్ని అడ్డుకున్న స్థానికులు**
**సర్వే పూర్తి చేసి, బోర్డు ఏర్పాటు**
**అభివృద్ధి చేయాలని మున్సిపాలిటీకి వినతి**

కుత్బుల్లాపూర్, మనం న్యూస్: నిజాంపేట్ కార్పొరేషన్ బృందావన్ కాలనీలోని ప్రభుత్వ పార్కు స్థలానికి 'హైడ్రా' (హెచ్ఎండీఏ) రక్షణ కల్పించింది. స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేసి ప్రభుత్వ భూమిగా బోర్డును ఏర్పాటు చేసింది.సర్వేనెంబర్ 93లోని 20 గుంటల ఈ స్థలాన్ని 2020లో కలెక్టర్ పార్కుగా ప్రకటించినా, మున్సిపల్ అధికారులు అభివృద్ధి చేయలేదు. దీన్ని ఆసరాగా చేసుకుని రెండు నెలల కిందట కబ్జాదారులు ఆక్రమించేందుకు యత్నించారు. స్థానికులు వారిని అడ్డుకుని హైడ్రాకు ఫిర్యాదు చేశారు.స్పందించిన హైడ్రా అధికారులు డీఐ సర్వే పూర్తి చేసి, ప్రభుత్వ భూమిగా నిర్ధారించారు. బుధవారం కమిషనర్ రంగనాథ్ ఆదేశాలతో, సీఐ నరేష్ ఆధ్వర్యంలో సిబ్బంది ఫెన్సింగ్ వేశారు. ప్రభుత్వ స్థలాన్ని కాపాడినందుకు కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ వెంటనే నిధులు కేటాయించి పార్కును అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, చంద్రశేఖర్, కామేశ్వరరావు, శైలజ, కుసుమ, స్వాతి తదితరులు పాల్గొన్నారు.



# చేతికి వచ్చిన మొక్కజొన్న, పత్తి పంటలు నేలపాలు

**లబోదిబోమంటున్న రైతులు వ్యవసాయ పొలాల్లోనే నిలిచిపోయిన వర్షపునీరు**

**పెట్టుబడి కూడా రాదంటున్న అన్నదాతలు**

షాద్ నగర్, అక్టోబర్ 29 (మనం న్యూస్) : ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పత్తి మొక్కజొన్న పంటలు నేలకరుగడంతో రైతులు లబోదిబోమంటున్నారు. రెండు రోజులుగా మోస్తారు నుంచి భారీ వర్షం కురుస్తుండడంతో చేతికొచ్చిన పంటలు నేల పాలవుతున్నాయనీ రైతులు కంటతడి పెడుతున్నారు.. పంట పొలాల్లో వర్షపు నీరు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో ఏమి చేయాలో తెలియక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. షాద్ నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు, నందిగామ, ఫరూక్ నగర్, కేశంపేట, కొందుర్గు, జిల్లేడు చౌదరిగూడ మండలాల్లో తుఫాను ప్రభావంతో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండడంతో ఎక్కడికి అక్కడే పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయని రైతులు పేర్కొంటున్నారు. నోటి కాడికి వచ్చిన పత్తి వర్షానికి తడిసిపోవడంతో ఏమి చేయలేని దుస్థితి ఏర్పడిందని రైతులు లబోదిబోమంటున్నారు. వేల రూపాయలు ఖర్చు చేసి పత్తి పంటను సాగు చేయడమే కాకుండా క్రిమిసంహారక మందులు పిచికారి చేసి పంటలను సాగు చేస్తే నోటికాడికి వచ్చిన పంటలు కళ్ళముందే నేల పాలవుతుంటే చూసి తాము తట్టుకోలేకపోతున్నామని రైతులు అంటున్నారు. ప్రభుత్వం తేమశాతం అనే విషయాన్ని పక్కనపెట్టి పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఆరుగాలం కష్టపడి మొక్కజొన్న పంటలను సాగు చేస్తే వర్షం కారణంగా ఎక్కడి పంటలు అక్కడే తడిసి ముద్దయిపోతున్నాయి. ఇదే విధంగా వర్షాలు కురుస్తుంటే తడిసి నా ధాన్యం మొలకెత్తి ఆస్కారం ఉంటుందని రైతులు అంటున్నారు. తుఫాను వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన అన్నదాతలను ప్రభుత్వం ఆదుకునేందుకు కృషి చేయాలని అన్నదాతలు వేడుకుంటున్నారు. ఒక్క పత్తి, మొక్కజొన్న పంటల పరిస్థితి ఇలాగ ఉంటే కూరగాయలు, వరి పంటల పరిస్థితి మరింత అధ్వానంగా ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడమే కాకుండా తేమశాతం పరిగణ లోకి తీసుకోకుండా కొనుగోలు చేసి అన్నదాతలను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేయాలని రైతులు వేడుకుంటున్నారు. ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఇళ్లల్లో నుంచి బయటకు వెళ్లలేని దుస్థితి ఏర్పడుతుందని రైతులు పేర్కొంటున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం సకాలంలో స్పందించి పంటలు నష్టపోయిన అన్నదాతలను ఆదుకునేందుకు కృషి చేయాలని రైతులు వేడుకుంటున్నారు. ఫరూక్నగర్ మండలంలోని అయ్యవారిపల్లి వాగు రోడ్డుపై నుంచి పారుతుండడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడింది అలాగే కొందరు మండల పరిధిలోని ఎన్కర్యాల వద్ద వాగు భారీగా ప్రవహిస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.





# అయోధ్య గేటు వద్ద రోడ్డు ఓవర్ బ్రిడ్జి నిర్మాణంకు గ్రీన్ సిగ్నల్

**సైట్ పరిశీలన పూర్తి తప్పనున్న కష్టాలు**

మేడ్చల్, అక్టోబర్ 28 ( మనం జిల్లా ప్రతినిధి ): గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని అయోధ్య వద్ద ఉన్న రైల్వే క్రాసింగ్ ఇబ్బందులు తప్పనున్నాయి. అయోధ్య రైల్వే గేట్ వద్ద రోడ్డు ఓవర్ బ్రిడ్జి ( ఆర్ఓబి ) నిర్మించడానికి గ్రీన్ సిగ్నల్ వచ్చినట్లు సమాచారం. ఈ మేరకు సైట్ పరిశీలన సైతం పూర్తయినట్లు సమాచారం. దీంతో త్వరలో రోడ్డు ఓవర్ బ్రిడ్జి పనులు ప్రారంభం కానున్నాయి.ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే ఇక ప్రయాణికుల కష్టాలు తీరినట్లే.

**గేటు పడితే అరగంట ఆగాల్సిందే**

గుండ్ల పోచంపల్లి నుండి మేడ్చల్ కు వెళ్లాలన్న అయోధ్య నుండే వెళ్లాల్సి ఉంటుంది. అయితే అయోధ్య దాటాక వచ్చే రైల్వే గేట్ వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు . హైదరాబాదు నుంచి నాగపూర్ వెళ్లే ప్రధాన రైల్వే ట్రాక్ ఇదే




కావడంతో ప్రతిరోజు 80 నుంచి 90 వరకు రైళ్లు రాకపోకలు సాగిస్తుంటాయి. దీనికి తోడు ఎంఎంటీఎస్ లోకల్ ట్రైన్ హైదరాబాదు నుండి మేడ్చల్ వరకు ప్రతిరోజు 12 ట్రిప్పులు నడుస్తుంది. ప్రతిసారి రైలు వచ్చినప్పుడు అల్లా గేటు వేయడంతో రోడ్డుకి ఇరువైపుల కిలోమీటర్ల వాహనాలు నిలిచిపోతున్నాయి. ఒక్కొక్కసారి పది నిమిషాల వ్యవధిలో రెండు మూడు ట్రైన్లు రావడంతో పది పదిహేను నిమిషాల పాటు వాహనదారులు వేచి ఉండాల్సిందే. ప్రతిరోజు 100 సార్లు రైల్వే గేట్ పడుతుండడంతో వాహనదారుల ఇబ్బందులు వర్ణాతీతం. ఈ రైల్వే గేటు వస్తుందంటే అమ్మో అంటూ వాన దారులు హైరానా పడుతున్నారు.

**రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిల నిర్మాణంలో జాప్యం**

మేడ్చల్ గౌడవెల్లి గుండ్ల పోచంపల్లి రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణ పనుల్లో జాప్యం వల్ల మేడ్చల్ వెళ్లే వాహనదారులు అయోధ్య రోడ్డు ని ఎంచుకోవడం వల్ల రద్దీ ఎక్కువ అవుతుంది. గౌడవెల్లి గుడ్ల పోచంపల్లి రైల్వే అండర్ పాస్ వంతెనల నిర్మాణంలో జాప్యం వాహనదారులకు శాపంగా మారింది. గుండ్ల పోచంపల్లి గౌడవెల్లి అండర్ పాస్ వంతెనలను త్వరగా పూర్తిచేయాలని ప్రజలు మొరపెట్టుకుంటున్న రైల్వే అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం రోడ్డు ఓవర్ బ్రిడ్జి పనులకు సైట్ పరిశీలన పనులు పూర్తయి ఆర్ఓబి నిర్మాణ పనులను త్వరలో ప్రారంభించనున్నట్లు అధికారులు ప్రకటించడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకుంటున్నారు.



# నిర్మాణాలకు 'రెరా' రక్ష

**నారెడ్కో వెస్ట్ జోన్ సమావేశంలో రెరా చైర్మన్ సత్యనారాయణ ప్రతి బిల్డర్ నిబంధనలు పాటించాల్సిందేనని స్పష్టీకరణ**

శేరిలింగంపల్లి, మనం న్యూస్: నిర్మాణ రంగంలో పారదర్శకతకు పెద్ద పీట వేస్తూ, ప్రతి నిర్మాణదారుడు తప్పనిసరిగా 'రెరా' (ఖఉఖఆ) రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని రెరా చైర్మన్ డాక్టర్ ఎన్. సత్యనారాయణ స్పష్టం చేశారు. వినియోగదారులకు భరోసా కల్పించేందుకు, నిర్మాణ రంగం సజావుగా సాగేందుకు రెరా నిబంధనలు దోహదపడతాయన్నారు.అక్టోబర్ 28న కల్చరల్ క్లబ్లో నారెడ్కో-వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్, తెలంగాణ కాంట్రాక్టర్ల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సత్యనారాయణ, రెరా నిబంధనల ఆవశ్యకతను సభ్యులకు వివరించారు. ప్రతిఒక్కరూ నిబంధనలు పాటించి ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో బిల్డర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు అతిథిగా పాల్గొన్నారు. నారెడ్కో చైర్మన్ ఎం. ప్రేమ్కుమార్, ప్రెసిడెంట్ బి. లక్ష్మీ నారాయణ, జనరల్ సెక్రటరీ కె. వి. ప్రసాద్ రావుతో పాటు పెద్ద సంఖ్యలో సభ్యులు హాజరయ్యారు.



# కూకట్పల్లిలో పోలీసుల ప్రత్యేక డ్రైవ్

**ఆసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం 11 మంది మహిళల అదుపు, ఆరుగురు రిమాండ్**

కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్: కూకట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు కొరడా ఝుళిపించారు. ఏసీపీ ఆదేశాల మేరకు, ఎస్హెచ్ఓ పర్యవేక్షణలో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి మంగళవారం రాత్రి దాడులు నిర్వహించారు.రాత్రి 10 గంటల నుంచి 12 గంటల మధ్య కెపిహెచ్బి మెట్రో స్టేషన్, పుల్లారెడ్డి స్వీట్స్, కూకట్పల్లి మెట్రో పరిసర ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. రోడ్లపై ఆసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న 11 మంది మహిళలను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్కు తరలించారు.వారిపై కేసులు నమోదు చేసి, సత్ప్రవర్తన నిమిత్తం స్థానిక ఎమ్మార్వో ఎదుట ప్రవేశపెట్టారు. అదుపులోకి తీసుకున్న 11 మందిలో ఆరుగురు పదేపదే నేరాలకు పాల్పడుతున్నారని (రిపీటెడ్), బైండ్ ఓవర్ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని గుర్తించారు. దీంతో ఆ ఆరుగురు మహిళలను ఏడు రోజుల నిమిత్తం కంది జైలుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.



# బాచుపల్లిలో కాంగ్రెస్ నూతన కార్యాలయం

**కూన శ్రీశైలం గౌడ్ చేతుల మీదుగా ప్రారంభం**

**పాల్గొన్న మెట్టు సాయికుమార్, భూపతిరెడ్డి**

కుత్బుల్లాపూర్, మనం న్యూస్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బాచుపల్లిలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం బుధవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి భూపతిరెడ్డితో కలిసి ఆయన నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఆగం పండు ఆధ్వర్యంలో ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దూసక గిరి, కాసాని మహేష్ ముదిరాజ్, కేశం నరేష్, రాపోలు బాలు, నవీన్, రాజేష్, మహమ్మద్ షకీల్, నందిగామ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్లకే పరిమితం కావాలి

**'మొంథా'పై పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ విజ్ఞప్తి**

**అధికార యంత్రాంగం పూర్తి అప్రమత్తం**

**విద్యుత్ వాడకంలో అత్యంత జాగ్రత్తలు అవసరం**



శేరిలింగంపల్లి, మనం న్యూస్: 'మొంథా' తుఫాను కారణంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ విజ్ఞప్తి చేశారు. అత్యవసరం ఉంటే తప్ప ఎవరూ ఇళ్ల నుంచి బయటకు రావొద్దని ఆయన ప్రజలను కోరారు.వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్లు తెలిపారు. జీహెచ్ఎంసీ, జలమండలి, మాన్సూన్, డిజాస్టర్ మేనేజ్మెంట్ బృందాలు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలన్నారు. విద్యుత్, రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి వంటి సమస్యలు తలెత్తితే వెంటనే సంబంధిత అధికారులకు లేదా తన కార్యాలయానికి సమాచారం అందించాలని కోరారు. ప్రజలు ఆందోళన చెందవద్దని, ఏ సమస్య ఎదురైనా తక్షణం పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. భారీ వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నివారణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**విద్యుత్ ప్రమాదాలపై హెచ్చరిక**

వర్షాల సమయంలో విద్యుత్ ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గాంధీ ప్రత్యేక సూచనలు జారీ చేశారు. తడిసిన చేతులతో స్విచ్ బోర్డులు, మోటార్లు ముట్టుకోవద్దని హెచ్చరించారు. విద్యుత్ స్తంభాలు, తెగిపడిన వైర్లకు దూరంగా ఉండాలన్నారు. ఉరుములు, మెరుపుల సమయంలో టీవీ, ఫ్రిడ్జ్, కంప్యూటర్ల ప్లగ్గను తీసివేయడం సురక్షితమని సూచించారు. ఇంట్లో చిన్న పిల్లలను విద్యుత్ వస్తువుల వద్దకు వెళ్లకుండా చూసుకోవాలని కోరారు.

# పౌల్ట్రీ రైతుల ఆస్తి పన్ను బకాయిల రద్దు పట్ల హర్షం

**సీఎం రేవంత్ ను కలిసి ధన్యవాదాలు తెలిపి సన్మానించిన పౌల్ట్రీ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు పాతూరి వెంకటరావు, రైతులు**



షాద్ నగర్, అక్టోబర్ 29(మనం న్యూస్) ఆస్తి పన్ను రద్దు చేస్తూ జీవో ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తీరు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పౌల్ట్రీ ఫెడరేషన్ నాయకులు రైతులు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో పౌల్ట్రీ రైతులకు విధించిన ఆస్తి పన్ను బకాయిలను రద్దు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం జీవో ను తీసుకురావటం పై షాద్ నగర్ పౌల్ట్రీ రైతులు తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు పాతూరి వెంకటరావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకుని శాలువాతో ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం పౌల్ట్రీ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు పాతూరి వెంకటరావు మాట్లాడుతూ... 80 వ దశకంలో సుమారు 200 కుటుంబాలు అప్పటి చటాన్ పల్లి గ్రామ పంచాయతీలో పౌల్ట్రీ ఫారాలను నెలకొల్పుకుని జీవనం సాగిస్తూ వస్తున్నారని, అప్పట్లో గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలలో పౌల్ట్రీ లకు ఆస్తి పన్ను మినహాయింపు ఉండేది అని వివరించారు. అప్పటి కాంగ్రెస్ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం షాద్ నగర్ ను మున్సిపాలిటీ గా మార్చి చటాన్ పల్లి గ్రామాన్ని మున్సిపాలిటీ లో విలీనం చేయటం జరిగింది అని , అప్పటి నుండి మున్సిపల్ అధికారులు ఎవరితో సంప్రదించ కుండా ఇష్టానుసారం గా ఆస్తి పన్ను కట్టాలని రైతులపై ఆస్తి పన్ను విధిస్తూ, కట్టాలని వత్తిడి చేస్తూ వచ్చారని అన్నారు.. దీనిపై పౌల్ట్రీ రైతుల తరుపున ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం లో ఉన్న మంత్రులను కలిసి విన్నవించటం, తెలంగాణ వచ్చిన తరువాత రాష్ట్ర మంత్రులు నిరంజన్ రెడ్డి, కేటీఆర్, ఈటెల రాజేందర్ మరియు ఎంపీ రంజిత్ రెడ్డి లను అనేక మార్లు కలవటం రైతుల బాధలు చెప్పటం, ఇలా నిరంతరం పోరాడటం వల్ల అప్పటి కేసీఆర్ ప్రభుత్వం 2021 లో రాష్ట్ర వ్యాప్తంగా పౌల్ట్రీ కు సంబంధించిన అన్ని రకాల పన్ను లు రద్దు చేస్తూ జీవో ను విడుదల చేయటం జరిగిందని అన్నారు. కానీ ఆనాటి మున్సిపల్ అధికారులు కావాలని బకాయిల పేరుతో రైతుల పై కోర్టు లో కేసులు వేసి రైతులను ఇబ్బందులకు గురి చేయటం జరిగిందని , దీనిపై కోర్టులో పోరాడుతూ, రావడం జరిగిందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్న రాష్ట్ర పీఏసీ ఛైర్మన్ ఆరేకపూడి గాంధీ సహకారంతో, ముఖ్య మంత్రి ప్రధాన సలహాదారుడు వేంనరేందర్ రెడ్డి లను కలవడం వారి కృషితో, స్తానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో రైతుల సమస్యను మానవతా దృక్పథంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి, రైతులపై ఉన్న ఆస్తి పన్ను బకాయిలను రద్దు చేస్తూ జీవో తీసుకురావడం ఆనందదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో పౌల్ట్రీ రైతులు గుదే వసంతరావు, మక్కాపాటి మల్లేశ్వర రావు, కొర్రపాటి శ్రీనివాస రావు, మలినేని సాంబశివ రావు, మలినేని శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు..

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం

**షాద్ నగర్ ఎమ్మెల్యే 'వీర్లపల్లి శంకర్'**
**ఫరూక్ నగర్ మండలానికి 54 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు**
**కేశంపేట మండలానికి 21మంది లబ్ధిదారులకు చెక్కులు**



షాద్ నగర్, అక్టోబర్ 29 (మనం న్యూస్) పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని ఇందులో రాజీ పడే ప్రసక్తే లేదని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.

మొదటగా ఆడపిల్లల తల్లిదండ్రులకు ప్రభుత్వం అండగా నిలబడుతుందని అందుకే కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలతో వారిని ఆదుకుంటుందని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో ఫరూక్ నగర్ మండలం, షాద్ నగర్ టౌన్, కేశంపేట మండలాలకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అదే విధంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ మండల తహసిల్దార్ నాగయ్య, ఎంపీడీవో బన్సీలాల్, తదితర స్థానిక నాయకులతో కలిసి చెక్కులు అందచేశారు. ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం అనేక చర్యలు చేపడుతుందని వివరించారు. ఫరుక్ నగర్ మండలానికి సంబంధించి 54 కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు అందజేయగా, అలాగే కేశంపేట మండలానికి 21 మందికి, షాద్ నగర్ పట్టణానికి సంబంధించి మరో 50 చెక్కులు పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీళ్ళ పల్లి శంకర్ లబ్ధిదారులతో మాట్లాడుతూ.. ప్రభుత్వం పేద ప్రజలను అన్ని విధాల ఆదుకునేందుకు ముందుకు వెళుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల ప్రజలతో పాటు అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధిలో ముందుకు తీసుకు వెళ్లే విధంగా ఆర్థికంగా చేయూతను అందిస్తున్నారని తెలిపారు. పేద ప్రజలకు ఉచిత బస్సు, సబ్సిడీపై సిలిండర్, రేషన్ దుకాణాలలో సన్న బియ్యం, రైతులకు ఉచిత కరెంట్, రైతు భరోసా, రుణమాఫీ, ఇలా అన్ని విధాల అభివృద్ధి పనులు చేపడుతున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి వాటిని ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామాల్లో నిర్మిస్తున్నారని పేర్కొన్నారు. దశలవారీగా అన్ని రంగాలను అభివృద్ధి చేస్తూ అన్ని వర్గాల ప్రజలను ఆదరిస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మాజీ జెడ్పిటిసి తండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, తహసిల్దార్ నాగయ్య, ఎంపీడీవో బన్సీలాల్, మండల పార్టీ అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బాల రాజ్ గౌడ్, కేశంపేట మండల పార్టీ అధ్యక్షుడు వీరేశం, లింగారెడ్డిగూడెం అశోక్ తదితరులు పాల్గొన్నారు..

# 'జూబ్లీ' గెలుపుపై మంత్రి దిశానిర్దేశం

**మంత్రి లక్ష్మణ్ కుమార్తో కాంగ్రెస్ నేతల భేటీ**

కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్తో వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థి భాషిపాక నాగమణి యాదగిరి బుధవారం భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజా సమస్యలు, బలహీన వర్గాల అభ్యున్నతి, డివిజన్ అభివృద్ధి వంటి అంశాలపై చర్చించారు. ముఖ్యంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికపై మంత్రి సమీక్షించారు.ఈ భేటీలో మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ను అత్యధిక మెజార్టీతో గెలిపించి, పార్టీ బలాన్ని మరింత పెంచాలని పిలుపునిచ్చారు.

